

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
సోమవారం | 30 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కేసీఆర్ నువ్వో కచరా

- బంగారు తెలంగాణను బెల్టు షాపుల తెలంగాణగా మార్చిండ్రు
- బడికి పోయే పిల్లలు బీర్లు పట్టుకుంటున్నారు
- కేసీఆర్ అవినీతికి బలై కుంగిన మేడిగడ్డ ప్రాజెక్టు
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ - మెదక్

'రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్ నువ్వో కచరాగానివి. నా కాలి గోటిని కొనలేవు' అని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెదక్‌లో జరిగిన కాంగ్రెస్ విజయభేరియాత్రలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలు చూసిన సోనియాగాంధీ ఒక తల్లి మనసుతో ఆలోచించి తెలంగాణ ఇచ్చిందన్నారు. ఏ ఉద్దేశంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారో ఆ లక్ష్యం నెరవరలేదని, అభివృద్ధి జరుగలేదని తెలిపారు. పదేళ్లలో నీళ్ల, నిధులు, నియామకాలు, ఉచిత విద్య వంటివి ఎన్నో ఆచరణలో అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బంగారు తెలంగాణను బెల్టు షాపుల తెలంగాణగా మార్చి తాగుబోతులను తయారు చేస్తున్నారని మండిపడ్డారు. బడికి పోయే పిల్లలు బీర్లు పట్టుకుంటున్నారని తెలిపారు. కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో లక్షల కోట్లు కేసీఆర్ మింగినట్లు ఆరోపించారు. కేసీఆర్ మేడిగడ్డ కుంగెందుకు బాంబులు వేసి కుట్ర పన్నారని అంటావ్, కనీస ఇంగిత జ్ఞానం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతికి బలై మేడిగడ్డ కుంగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు పట్టిన దరిద్రం పోవాలంటే బీఆర్ఎస్ ఓడిపోవాలని, కాంగ్రెస్ 2లో...

కాంగ్రెసోళ్లకు సిగ్గులేదు

- సునీతారెడ్డిని గెలిపించే బాధ్యత మదన్‌రెడ్డిదే
- మదన్‌రెడ్డిని గెలిపించే బాధ్యత నాది
- ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు





నవ తెలంగాణ నర్సాపూర్

'యాసంగిలో రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఢిల్లీలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం తగదు. కాంగ్రెసొళ్లకు సిగ్గు లేదు' అని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని చాముండేశ్వరి కల్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార శంఖారావం సభలో మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ చెప్పేవన్నీ పచ్చి అబద్దాలే అన్నారు. వాళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులవి తిట్లు అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు కిట్లు ఇస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మన కళ్లను మనం పొడుచుకున్నట్లేనని అన్నారు. మెడ మీద తలకాయ ఉన్నవాడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించే బాధ్యత ఎమ్మెల్యే మదన్ రెడ్డి దేనని అన్నారు. మదన్‌రెడ్డిని ఎంపీ చేసే బాధ్యత తనదేనని హరీశ్‌రావు వెల్లడించారు. నర్సాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే, ఎంపీ పదవులు దక్కడంతో నర్సాపూర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సునీతారెడ్డి కలిసి ప్రచారం నిర్వహించడంతో నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి 2లో...



30న సీఎం కేసీఆర్ సభ

- పటిష్ట బందోబస్తుకు ఏర్పాట్లు
- జిల్లా ఎస్పీ చెన్నూర్ రూపేష్

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

సీఎం సభకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ ఈ నెల 30న తెలంగాణ రాష్ట్ర 2లో...



మాస్టర్ ట్రైనర్స్‌కి శిక్షణ

నవతెలంగాణ సిద్ధిపేట కలెక్టరేట్

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం రాత్రి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ ఇచ్చారు. ఈవీఎం మిషన్లలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాడ్లకు అనుసంధాన ప్రక్రియ, వీవీ ప్యాడ్ మిషన్‌లో పేపర్ అమర్చే విధానం, కంట్రోల్ యూనిట్ 2లో...



చైతన్యానికి అడ్డా

- దొమ్మాట నుంచి దుబ్బాకగా మార్పు
- ప్రతి ఎన్నికలో విలక్షణమైన తీర్పు
- ఇక్కడి ఓటర్లు రాజకీయంగా చైతన్యవంతులు

నవ తెలంగాణ- దుబ్బాక

దుబ్బాక చైతన్యానికి అడ్డాగా నిలుస్తోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిలూదింది. ప్రతి ఎన్నికలోనూ ఇక్కడి ఓటర్లు రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రతిసారీ విలక్షణమైన తీర్పు ఇస్తున్నారు. ప్రధాన పార్టీలకు చెందిన వ్యక్తులే అధికంగా విజయం సాధించి గుర్తింపు పొందారు. దుబ్బాకలోని రామసముద్రం చెరువు కట్టపై కూర్చుని కేసీఆర్ కవిత్వాలు రాసేవారు. 4, 5లో...

మీకు తెలుసా!

జనరల్ నుంచి ఎస్సీకి రిజర్వు చేయబడిన జహీరాబాద్ నియోజకవర్గంలో పునర్విభజనకు పూర్వం ఉన్న కోహీర్ మండలం, జహీరాబాద్ మున్సిపాలిటీ, జహీరాబాద్ మండలం,ఝరాసంగం మండలాలు యథాతథంగా కొనసాగుతున్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మెజార్టీ ప్రాంతం ఉండి జహీరాబాద్ సెగ్మెంట్‌లో 3 గ్రామాలు ఉన్న న్యాల్‌కల్ మండలం ఇప్పుడు పూర్తిగా జహీరాబాద్ నియోజకవర్గంలో చేరింది. పూనర్విభజనకు పూర్వం ఉన్న రాయికోడ్ మండలం అందోల్ నియోజకవర్గంలో ఉంది.

కాంగ్రెసోళ్లకు సిగ్గులేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతారెడ్డి మాట్లాడుతూ తనకు నర్సాపూర్ టికెట్ కేటాయించడంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారం ఎంతో ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, కేటీఆర్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సాపూర్ ఎన్నికల ఇన్చార్జి వెంకట్ రామ్ రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర చైర్మన్ దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ , జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ గౌరీ వెంకట్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, జడ్పిటిసిలు పబ్బ మహేష్ గుప్తా,బబ్య నాయక్, ఎంపీపీలు కల్లూరి హరికృష్ణ, నర్సింలు, మంజుల ,ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, రమణ గౌడ్, సార రామా గౌడ్ ,గౌరీ శంకర్ ,శ్రీనివాస్ రెడ్డి ,అశోక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు రాజు యాదవ్, వెంకట్రామిరెడ్డి, నాయకులు శ్రీధర్ గుప్తా, పంబల్ల బిక్షపతి సత్యం గౌడ్ ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

మాస్టర్ ట్రైనర్స్‌కి శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఆపరేట్ చేసే దశల గురించి క్షుణ్ణంగా వివరించారు. సమావేశంలో సిద్దిపేట గజ్వేల్ ఆర్వోలు రమేష్ బాబు బన్సీలాల్ డిస్ట్రిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ బృందాధికారి అయోధ్య రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

30న సీఎం కేసీఆర్ సభ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నారాయణఖేడ్ పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం సుమారు 600 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తోందన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం చూపితే శాఖాపరమైన చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని అయా పార్టీల్లోని అసంతృప్తులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లోకి చేరికల పర్వం కొనసా గుతూనే ఉంది.ఆదివారం బీఆర్ఎస్,బీజేపీ పార్టీల్లోని అసంతృప్తులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు జిల్లా ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.మండల కేంద్రానికి చెందిన ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్,నర్సింహుల పల్లి గ్రామ ఉప సర్పంచ్ కుంట హరీశ్,బీఆర్ఎస్ నాయకులు బోనాల మల్లేశం,ఇస్కిల్ల ఐలయ్యతో పాటు మండల కేంద్రంలోని యాదవ సంఘ నాయకులు, వీరాపూర్ గ్రామంలోని పలువురు బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరినట్టు మండలాధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ లో చేరిన అయా పార్టీల శ్రేణులకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఒగ్గు దామోదర్, ముక్కీస రత్నాకర్ రెడ్డి,రొడ్డ మల్లేశం,మంకాల ప్రవీన్, మానాల రవి,దోనే వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఆటో యూనియన్ సభ్యులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీన రసింహ స్వామి ఆటో యూనియన్ సభ్యులు మానవత్వం చాటారు. మండల కేంద్రంలో నిలువ నీడ లేని పలువురు వృద్ధులు శీతాకాలం చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆదివారం ఆటో యూనియన్ సభ్యులు తమ చందాలతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఆటో యూనియన్ సభ్యులు చూపిన మానవత దృక్పథానికి మండల కేంద్రంలోని ప్రజలు అభినందనలు తెలిపారు.

నర్సాయపల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయ పల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్ని కల నేపథ్యంలో శాంతి భద్రత లపై చేర్యాల సిఐ సత్యనారా యణ రెడ్డి ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్ పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అలీ, చేర్యాల ఎస్సై భాస్కర్ రెడ్డి, కొమరవెల్లి ఎస్ఐ నాగరాజు,మద్దూరు పోలీస్ సిబ్బంది,సెంట్రల్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

కేసీఆర్ నువ్వో కచరా

(మొదటి పేజీ తరువాయి)

గెలవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి నెల మహిళలకు రూ.2500 వేస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల పింఛన్ రూ.4 వేలు ఇస్తామని, ఎకరానికి రూ.15 వేలు, కౌలు, భూమి లేని రైతులను రూ. 12 వేలు ఇస్తామన్నారు. మంచి పనులు జరగాలి, తెలంగాణ బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని స్పష్టం చేశారు. కేసీఆర్ బై బై, ఇక ఫాం హౌస్ లో రెస్ట్ తీసుకో అనే నినాదంతో ముందుకెళ్తున్నారు. ప్రభుత్వం అణచి చేస్తున్నప్పుడు, సమానత్వం లేనప్పుడు ప్రశ్నించే గొంతుకగా ప్రభుత్వం తప్పులను నిలదీసేందుకు తాను ఎంపీగా నిలబడి గెలిచానని తెలిపారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ ను చూస్తుంటే 20 ఏళ్ల క్రితం తనను తాను చూసినట్లు అనిపిస్తుందన్నారు. పేదల ప్రజల పక్షాన రోహిత్ ఉంటాడనే నమ్మకం ఉందన్నారు. పేదలకు సేవ చేయాలని, యువకులకు ఆదర్శంగా ఉండాలి అనుకున్నాడు కాబట్టి కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చిందని తెలిపారు.

మల్లారెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి మంత్రి మల్లారెడ్డిపై మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పిల్లికి బిచ్చం వేయని దరిద్రుడు.. సదువురాని మల్లారెడ్డి గాడు చెరువులను కబ్జా పెట్టిండని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అరేయ్ మల్లారెడ్డిగా రాజకీయాల్లో నీకంటే సీనియర్ రా.. నేను మొప్పై ఏళ్లుగా సోషల్ సర్వీస్ పేరిట సేవ చేస్తున్న రా మల్లారెడ్డి. నీ అల్లుడిది డుప్లికేట్ ఎంటికలు, మాటలు, వాడు వచ్చి మల్కాజిగిరిలో ప్రజలకు ఏం సేవ చేస్తాడని ప్రశ్నించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని మంత్రి హరీశ్‌రావు, దేవేందర్ రెడ్డిని జైలుకు పంపడం ఖాయమన్నారు. ఎవడబ్బ



సొమ్మని లక్షల కోట్లు దోచుకొని ప్రతీ ఒక్కరిపై లక్షన్నర అప్పు పెట్టారని ప్రశ్నించారు. సోనియా తెలంగాణా ఇస్తే మీ కుటుంబాలు ఎదిగాయని, మరో నెలలో హరీశ్ అనే శని పోతుందని పేర్కొన్నారు. జిల్లా నుంచి ప్రభుత్వ కార్యాలయాలను సిద్దిపేటకు తరలించారన్నారు. సిగ్గు శరం లేకుండా డబ్బులు ఇచ్చి కాంగ్రెస్ నేతలను కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లు ఇచ్చి కొనడం అవసరమా, అదే డబ్బులు సంక్షేమం కోసం పెట్టేనికి రాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మెదక్, నర్సాపూర్, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రోహిత్, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జీవన్, పవన్, నరేందర్, అనిల్, అఫ్జల్, హఫీజ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌కు బుద్ది చెప్పాలి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే

నవతెలంగాణ – మెదక్

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్‌కు ప్రజలు బుద్ది చెప్పాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయభేరియాత్రలో భాగంగా ఆదివారం మెదక్ సీఎస్ఐ చర్చి గౌండ్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో ఖర్గే మాట్లాడుతూ తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా గాంధీ ఇస్తే, లబ్ధి పొందుతుంది మాత్రం కేసీఆర్ కుటుంబం అని తెలిపారు. కాంగ్రెస్‌తో సీఎం అయిన కేసీఆర్ ప్రాజెక్టుల పేరిట తెలంగాణను దోచుకున్నారని విమర్శించారు. సమైక్య పాలనలో తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉండేదని, ఇప్పుడు 5 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని వెల్లడించారు. ప్రతి ఒక్కరి తల మీద అప్పు చేసిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుందన్నారు. మహాలక్ష్మి పేరిట మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని, రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని తెలిపారు. భూమిలేని కౌలు రైతులు, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని, ప్రతి ఇంటికి నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని, వరికి సబ్సిడీ రూపంలో బోనస్ కింద క్వింటాల్‌కు రూ.500 ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ప్రపంచంలోనే మెదక్ జిల్లా గుర్తింపు పొందిందని, మెదక్ నుంచి నిలబడి ఇందిరా గాంధీ గెలిచారని తెలిపారు. హిందుస్థాన్‌లోనే మెదక్ ప్రజలు మంచి వాళ్లని, మాజీ ప్రధానిఇందిరా గాంధీని మంచి మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ గెలిచిన తరువాత బీహెచ్ఈఎల్, ఆర్డినెన్సు, బీడీఎల్ వంటి మూడు పెద్ద కంపెనీలను ఏర్పాటు చేశారన్నారు. వేల మంది పని చేస్తున్న కంపెనీలను అమ్మేందుకు మోదీ ప్రయత్నిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. నాణేనికి ఒకవైపు బీఆర్ఎస్ మరో వైపు బీజేపీ ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం, ప్రజల హక్కుల కోసం పోరాడుతోందని, మెదక్, నర్సాపూర్, దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థులు రోహిత్‌రావు, రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. సమావేశంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే హనుమంత్ రావు, సుప్రభాత రావు, మాణిక్ రావు ఠాక్రే, సుహాసిని రెడ్డి, అనిల్ కుమార్, జీవన్, పవన్, అఫ్జల్, సురేందర్ గౌడ్, నరేందర్, హఫీజ్, పరుశ రాం గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలి



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్‌లోని ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు చెల్లించాలని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా ఏగొండ స్వామి, వేణు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మొదలయ్యినప్పటి నుండి ఇప్పటి వరకు కటింగ్ చార్జీలు ఇవ్వకపోవడం వలన పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్రెస్ లు రెండు జతల దుస్తువులు మాత్రమే ఇచ్చారు. మిగిత ఇవ్వవల్సిన దుస్తువులను వెంటనే ఇవ్వాలన్నారు.పెట్టెలు పాతవాటి తొనే సర్దుకపోతున్నారు విద్యార్థులు వారికి నూతన పెట్టెలు ఇవ్వాలన్నారు.ట్యూటర్ ను నియమించి విద్యా ర్థులకు చదువులో మరుగ్గా ఉండే విధంగా విద్యార్థులను తయారు చేయడానికి ట్యూటర్ ను నియమించవల్సి ఉన్నప్పటికి వారు క్రమం తప్పకుండా రావడం లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా వారానికి,15 రోజుల కొకసారి విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాల్సి ఉన్నప్పటికి సరిగ్గ చేయడం లేదు కాబట్టి ప్రతి హాస్టల్ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు వెంటనే చెల్లించి,మెన్ ప్రకారం నాణ్యమైన అహారం అందించాలని కొరుతున్నాం.

మంత్రికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గంగాపూర్-యూసుఫ్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ యాదవ్ వివాహం నవంబర్ 1వ తేదీన తూంకుంటలోని మొగ్గుళ్ళ రామ కృష్ణా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగనుంది. మంత్రి హరీశ్ రావును ఆదివారం హైద్రాబాద్ లోని తమ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి వివహనికి హజరు కావాలని కోరుతూ వివహ ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో మర్కుక్ యాదవ మహసభ మండలాధ్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్,ములుగు మండల యాదవ మహసభ ఉపాధ్యక్షులు మారబోయిన బాబు యాదవ్,బీఆర్ఎస్ నాయకులు సుర్వి వెంకట్ గౌడ్, ,తదితరులున్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కత్తి కార్తీక గౌడ్



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక గడ్డను, కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టేది లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక పట్టణంలోనే ఇల్లు నిర్మించుకుని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వంతు సేవలు అందిస్తానని అన్నారు. దుబ్బాక టికెట్ తనకు రాకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తామని అన్నారు. దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిచేలా చేయడమే తన ఆశయమని తెలియజేశారు.నాతోపాటు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సీనియర్ నాయకులు దుబ్బాక కు సేవ చేయడానికి మా జీవితాలు అంకితం చేసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వార్డులో ఫ్రీ టాస్ ఫైలేరియా సర్వే



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో శనివారం రాత్రి 8 గంటల నుండి 12 గంటల వరకు ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వే ఇంటింటికి తిరిగి ఫైలేరియా బ్లడ్ శాంపిల్ సేకరించారు. కార్యక్రమంలో ఫైలేరియా అధికారులు కృష్ణమూర్తి సి .హెచ్. ఓ మాట్లాడుతూ ఫైలేరియా సంబంధించిన రోగకారక క్రిములు ఏమైనా వ్యాప్తి చెందుతున్నాయా అని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటికి తిరిగి మురికి కాల్వలను శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.దోమల నివారణకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని దోమల వల్ల అనేక రకమైన వ్యాధులు సంక్రమిస్తాయని ఫైలేరియా మలేరియా . డెంగు .చికెన్ గునియా లాంటి వ్యాధులు సంక్రమిస్తాయని మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అదే విధంగా శు భ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా మనము నిద్రిస్తున్న సమయంలో మచ్చర్దానులను. ఆల్ అవుట్లను ఓడమాసు లాంటి క్రిములను వాడి దోమల నుండి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీలో16 మంది పారామెడికల్ సిబ్బంది చేత సుమారు 300 మందికి బ్లడ్ స్మియర్స్ తీసి ఫ్రీ టాస్ మైక్రో ఫైలేరియా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ చందు, . రమేష్ సిద్దిపేట్ శ్రీనివాస్ .సబ్‌యూనిట్ ఆఫీసర్ గజ్వేల్ హెల్త్ అసిస్టెంట్ డి. వాసుదేవ్ . సురేష్ కుమార్ జితేందర్ రెడ్డి .సాయిరాం ఇంకా ల్యాబ్ టెక్నీషియన్స్ బాల రాజేశం ఫరీద్ ఖాన్. రమేష్ ఎఫ్ .ఎన్. ఓ . సిద్దిపేట.మంగ ఏ. ఎన్. ఎం. మంజుల .స్వప్న .ఆశ వర్కర్లు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

బీఆర్ఎస్‌తోనే గిరిజన జీవితాల్లో కొత్త వెలుగు



నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్‌తోనే గిరిజన జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మాజీ జెడ్పీటీసీ బిల్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి సి ద్దిపేట జిల్లా అధ్యక్షులు సత్యం, ఉప సర్పంచ్‌ల ఫోరం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నరసింహ నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అంబ్రియా, సోమ్లా, డాక్యా, నర్సింగ్ రావు పల్లి, లక్ష్మీ నగర్ తాండలలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పూల్ సింగ్‌తో కలిసి బీఆర్ఎస్ పార్టీ తరఫున పద్మాదేవేందర్ రెడ్డి గెలిపించాలని ఇంటింట ప్రచారం చేశారు. అనంతరం పాపన్నపేటలోని పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 500 జనాభా ఉన్న గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరిజనుల స్థితిగతులు తెలిసిన కేసీఆర్ గిరిజన తాండల అభివృద్ధి చేసి చూపించారన్నారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి గిరిజన తండావాసులందరూ తహతహలాడుతున్నారన్నారు. వీరి వెంట మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశం గుప్తా, బాచారం సర్పంచ్ వెంకట రాములు, నాయకులు తిరుపతి రెడ్డి, లక్ష్మా గౌడ్ తదితరులు ఉన్నారు.

హక్కులు పొందాలంటే ఐక్యత కీలకం



నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- కొల్చారం

కుమ్మరులు కావాల్సిన హక్కులు పొందాలంటే ఐక్యత కీలకమని నూతనంగా ఎన్నికైన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు కుమ్మరి భూమయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పైతరలో కుమ్మరి సంఘం మండల స్థాయి నూతన కార్యవర్గాన్ని నర్సాపూర్ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షులు కుమ్మరి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి కుమ్మరి సురేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కుమ్మరులు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచారని, కుమ్మరులు కలిసి కట్టుగా ఉండి పోరాడితేనే హక్కులను సాధించగలమన్నారు. కుండలు చేసే అధునాతన పరికరాలు ప్రభుత్వ సబ్సిడీతో పొందడం మన హక్కు అన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కుమ్మరి సత్యయ్య, మండల అధ్యక్షులుగా కుమ్మరి భూమయ్య, ఉపాధ్యక్షులు గా నాగరాజు (పైతర), ప్రధాన కార్యదర్శి కుమార్, ఏడుకొండల్ (కొల్చారం), కోశాధికారి రవి (ఎనగండ్ల), ప్రచార కార్యదర్శులు నరేష్, సహాయ కార్యదర్శి గురుజై (పోతంశెట్టిపల్లి) లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ కుమ్మరి గణేష్, ప్రచార కార్యదర్శి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలను ఆదుకుంటున్న ఘనత కేవలం కేసీఆర్‌కే దక్కిందని ఎన్నికల ఇన్చార్జ్ పన్యాల భూపతిరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రేఖల హేమలత శేఖర్ గౌడ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో ఉదయం పార్టీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో కూరగాయల దుకాణంలో కూరగాయలను అమ్ముతూ, లాండ్రీ షాపులో బట్టలను ఐరన్ చేస్తూ వినూత్న పద్ధతిలో ప్రచారాన్ని చేపట్టారు. కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్ రెడ్డి, ఎంపీటీసీ కత్తుల స్వర్ణలత వెంకటేష్, నాయకులు నాయకుని మల్లేష్ ముదిరాజ్, ఏంజాల ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీహరి గౌడ్, రంగు గణేష్, పాండు గౌడ్, అప్సర్, రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారానికి దూరంగా ఉంటున్న ఉద్యమకారులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : మండలంలో బీఆర్ఎస్ పార్టీ ముందస్తుగా ప్రచారం చేపట్టినప్పటికీ ఉద్యమకారులు దూరంగా ఉంటున్నారు. మనోహరాబాద్ మండలంలో పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ పార్టీ చేపట్టిన ఉద్యమాలలో పాల్గొని పలు పోలీస్ కేసులలో ఇబ్బందులకు గురయ్యారు. గత కొన్ని నెలలుగా పార్టీ చేపడుతున్న అనేక కార్యక్రమాలకు పార్టీ ఉద్యమకారులకు సమాచారం ఇవ్వకుండా తమను గుర్తించకుండా అవమానాలకు గురి చేస్తున్నారని వారు బాహటంగానే చెప్తున్నారు. అదే సమయంలో పార్టీ ఉద్యమకారులంతా గత నెల రోజుల క్రితం గజ్వేల్ లో సమావేశాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని పార్టీ ఉద్యమకారులకు ఏమాత్రం గౌరవం దక్కడం లేదని ఇలాగే ఉంటే తామంతా భవిష్యత్ కార్యాచరణను చేపట్టనున్నట్టు వారంతా తెలిపారు. ఎన్నికలకు ముందే ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేసినప్పటికీ పార్టీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే గత నాలుగు రోజుల క్రితం మండలంలో ప్రారంభమైన ప్రచారానికి ఉద్యమకారులతో పాటు మరికొంతమంది ముఖ్య నాయకులు దూరంగా ఉంటున్నారు. వారితోపాటు మనోహరాబాద్ మండలం ఎంపీపీ సైతం ప్రచారంలో పాల్గొనకపోవడం గమనార్హం.

మున్నూరు కాపులకు కేసీఆర్ సముచిత స్థానం కల్పించారు

- పదేళ్లలో అంచెలంచెల అభివృద్ధి
- ఆడ బిడ్డ పద్మను ఆశీర్వదించండి
- బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



నవతెలంగాణ-మెదక్/హావెలిఘనపూర్

పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో మున్నూరు కాపులకు కీలకమైన పదవులను కట్టబెట్టి సముచిత స్థానం కల్పించారని బీసీ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన మున్నూరు కాపు ఆత్మీయ మహాసభలో ఎమ్మెల్యే, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ... గత నలభై, యాభై ఏళ్ళ ఎలాంటి అభివృద్ధి లేక గ్రామంలో దరిద్రాన్ని చూడల్సి వచ్చిందన్నారు. కరెంటు, సాగు నీటి కష్టాలతో ఆడ బిడ్డల పెళ్లి చేయలేక ఎన్నో అవస్థలు పడాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చాక మున్నూరు కాపు బిడ్డలు గౌరవంతో బతుకుతున్నారని తెలిపారు. ప్రపంచానికి అన్నం పెట్టే గొప్ప కులం మున్నూరు కాపులదని, అన్ని రాజకీయ పార్టీలు ఐక్యమత్యంగా ఉన్న మున్నూరు కాపుల వైపు చూస్తున్నాయని తెలిపారు. గతంలో సీఎంగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి మున్నూరు కాపు కులానికి పది గుంటల భూమి ఇవ్వమంటే, వెకిలి నవ్వులు నవ్విన పరిస్థితి ఉందన్నారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగర నడి బోడ్డున కోకాపేటలో రూ. 500 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని మున్నూరు కాపు భవనం కోసం కేటాయించి, నిధులు ఇచ్చారన్నారు. తెలంగాణ వచ్చాక నాణ్యమైన కరెంట్, నీళ్ళు, రైతు బంధు ఇవ్వడంతో భూమికి బరువయ్యేంత పంటలు పండుతున్నాయన్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎకరా భూమి అమ్ముకొని ఆడ బిడ్డల పెళ్లి చేసిన పరిస్థితి ఉండేదని, కేసీఆర్ పాలనలో అప్పు లేకుండా ఆడ బిడ్డల పెళ్లి చేస్తున్నారన్నారు. ఎన్నికలు వచ్చినపుడు ఎంతో మంది వస్తుంటారని మున్నూరు కాపులు ఒక్కసారి ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, వెంకటేశ్వర్ రావు, చంద్రపాల్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, బట్టి జగపతి, హన్మంత్‌రావు, యాదగిరి, శివదయాల్, నాయిని ప్రసాద్, పూల మల్లేష్, భువనగిరి శేఖర్, వీరు, రాము తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

మాసాయిపేటలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని ఆలయాల్లో నర్సాపూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఆదివారం పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మొదటగా విరలేశ్వర ఆలయంలో గ్రామ చావిడి వద్ద హనుమాన్ దేవాలయములో నేషనల్ హైవే పక్కన షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు తన స్వగ్రామంలో తన ఇంటి నుంచి పురవీధుల గుండా డప్పు సప్పుళ్లు, వాయిద్యాల మధ్య భారీగా కాంగ్రెస్ శ్రేణులు ఆహ్వానం పలుకుతూ శాలువాలతో రాజిరెడ్డిని సన్మానించారు. పోటా పోటీగా భారీ స్లోగన్లతో స్వాగతం పలికారు. తన పుట్టిన ఊరు నుంచే ఎన్నికల సందడి మొదలు పెట్టారు. అందరి సహకారంతో కాంగ్రెస్ అధిష్టానం తనకు ఎమ్మెల్యే బీఫామ్ అందజేసిందని రాజిరెడ్డి తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు, నాయకుల అండదండలతో భారీ మెజార్టీతో గెలుపొంది నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం తథ్యమన్నారు. ఎన్నికల శంఖారావానికి ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు ఎంపిటీసీలు సర్పంచులు సీనియర్ నాయకులు మండలాల్లోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సునితారెడ్డికి మద్దతుగా

తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీత లక్ష్మారెడ్డికి మద్దతుగా మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నర్సాపూర్‌కు ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నర్సాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున మండలంలోని రంగంపేట, తుక్కాపూర్, కోనాపూర్, మాందాపూర్, ఎనగండ్ల, సంగాయిపేట, వరిగుంతం, పోతంశెట్టిపల్లి తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జరగబోయే శాసనసభ ఎన్నికల్లో నర్సాపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, తుక్కాపూర్ సర్పంచ్ మాధవి శ్రీశైలం, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, రంగంపేట సర్పంచ్ సుజాత రమేష్, కోనాపూర్ సంతోష్ రావు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు

ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నార్సింగి

ప్రశాంత వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతికదాడులు చేస్తూ అల్లకల్లోలం చేస్తున్నారని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్ రెడ్డి ఆరోపించారు. మండల పరిధిలోని జప్తి శివనూర్, అమ్మెట్ గ్రామాలైన ఎస్సీ కాలనీ, కాశ్యా తాండా, సరోజినీ నగర్‌లో బీఆర్ఎస్ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జప్తి శివనూర్ గ్రామానికి పద్మ చేరుకోగా జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, ఎంపిపి సబిత రవీందర్, వైస్ ఎంపిపి సుజాత శంకర్, సర్పంచ్ షరీఫ్ షేక్, గ్రామ ప్రజలు డప్పు చప్పుళ్ళు మధ్య, మహిళలు బోనాల తో స్వాగతం పలికారు. అనంతరం యాదవులు గొంగళి కప్పి, మేక పిల్లను బహూకరించారు. ఎస్సీ కాలనీ మహిళలు హారతి పల్లంతో హారతి పట్టి, వీర తిలకం దిద్ది, పూలు జల్లుతూ స్వాగతం పలుకగా, పద్మా వారితో పాటు బతుకమ్మ ఆడి వారిలో మరింత ఉత్సాహాన్ని నింపారు. కాష్యా తాండా లో గిరిజన మహిళలు వారి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అక్కడ కాంగ్రెస్ నాయకులు పద్మ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవ చోటు చేసుకుని, భౌతిక దాడికి దారి తీసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారిని శాంతింపజేశారు. అనంతరం ప్రచార కార్యక్రమంలో పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న మెదక్ నియోజకవర్గాన్ని మైనంపల్లి హన్మంతరావు అతని తనయుడు పోటీ చేస్తున్నందున, ఓటమి తప్పదని తెలుసుకుని నియోజకవర్గాన్ని అల్లకల్లోలం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. తన హయంలోనే నియోజకవర్గం అభివృద్ధి జరిగిందని, సీసీ రోడ్లు, నీటి వసతులు, అనేక సంక్షేమ పథకాలు ఇక్కడి ప్రజలకు చేరాయన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా, ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, శేరిపల్లి సర్పంచ్ చెప్యాల మల్లేశం, చిన్న శంకరంపేట వైస్ ఎంపిపి సత్యనారాయణ గౌడ్, నార్సింగి మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, చిన్న శంకరంపేట పార్టీ అధ్యక్షుడు రాజు, పోతురాజు రమణ, మాజీ వైస్ ఎంపిపి మల్లేష్ గౌడ్, ఏమా వెంకటేశం, కాశులపూర్ యాదగిరి యాదవ్, గొండ స్వామి యాదవ్, అజయ్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసమ్మతి నేతలకు మంత్రి బుజ్జగింపు



నవతెలంగాణ-కొండపాక

పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. మండలంలో పార్టీ పట్ల గత కొద్ది రోజుల నుంచి అసంతృప్తితో ఉన్న వారిని హైదరాబాదుకు పిలిపించుకొని మాట్లాడారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడుతున్నా తమకు గుర్తింపు లేకుండా పోయిందని మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్యకర్తలు ఇటీవల దుద్దెడలో సమావేశం నిర్వహించారు. విషయం తెలిసిన మంత్రి ఆదివారం వారితో మాట్లాడి పార్టీ కోసం కష్టపడే వారిని ఎప్పుడూ మర్చిపోదని వారికి అండగా నిలుస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న విషయాలను తన దృష్టికి తేవాలన్నారు.

ప్రచారాన్ని అడ్డుకున్న వారి పై కేసు నమోదు

నవతెలంగాణ-నార్సింగి

ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన మెదక్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డిని అడ్డుకున్న ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డి జప్తిశివనూర్, శివనూర్ అమ్మెట్ గ్రామాలలో శంకపూర్, శంకపూర్ తాండా పరిసర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తీసుకున్నారు. ఆదివారం పద్మ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిమిత్తం ర్యాలీగా కాశ్యా తాండాకు చేరుకోగా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, షేక్ గౌస్, షేక్ యాసీన్‌లు వారిని అడ్డుకున్నారు. దుర్భాషలాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఘర్షణకు దిగారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. పోలీసులు ఇరువర్గాల వారిని సముదాయించి పంపించి వేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్ చేరుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, షేక్ గౌస్, షేక్ యాశీన్‌లపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.





పొట్ట కూటి కోసం..

పుట్టెడు తిప్పలు

- ప్రమాదమని తెలిసినా తప్పని పరుగులు
- రోడ్డుకు ఇరువైపులా స్థలమిస్తే ఉపాధి పెరిగేది

నిత్యం పరుగులు పెట్టకపోతే పొట్టనిండదు. రెక్కలు ఆడితే తప్ప నోటి కాడికి బుక్క రాదు. బతుకుతెరువు కోసం ఈ పరుగులు ప్రమాదమని తెలిసినా కాలు ఆగడం లేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ పట్టణం రహదారిపై తోపుడు బండ్ల వ్యాపారుల కుటుంబాలు నిత్యం పరుగులు పెడుతున్నాయి. ఒక్కొక్క కుటుంబం నుంచి ఇద్దరు సభ్యులు ప్రజ్ఞాపూర్ పట్టణంలో బస్సుల వద్ద మక్క కంకులు, జామ పండ్లు, అరటిపండ్ల బండ్లుతో పాటు వివిధ తినుబండారం వస్తువులను అమ్ముకొని జీవనం గడిపుతున్నారు. కాగా, ఆయా కుటుంబాలను నవతెలంగాణ పలకరించగా.. వారి సమస్యలు ఏకరవు పెట్టారు. దీనిపై ప్రత్యేక కథనం..

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 30 ఏండ్ల కిందట ప్రజ్ఞాపూర్‌కు వచ్చి మక్క కంకులు, జామ పండ్లు.. తదితర కాయలు, తినుబండారాలను బండ్ల మీద అమ్ముకుంటూ అక్కడే నివాసముంటున్నారు. ఇలా సుమారు 100 కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. ప్రస్తుతం రింగ్‌రోడ్ కావడం వల్ల బతుకుదెరువు తలకు మించిన భారంగా మారిందపి చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు, కరీంనగర్ నుంచి ప్రజ్ఞాపూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ప్రయివేటు వాహనాలు, ఇతర వాహనాలు ప్రజ్ఞాపూర్‌లో కొంతసేపు ఆపుకొని ఉండటం వల్ల బస్సుల దగ్గరికి వెళ్లి విక్రయించుకుంటారు. బస్సులు రాగానే చిరు వ్యాపారులు పరుగులు పెట్టి ప్రయాణికులకు అమ్ముకుంటూ ఉంటారు. ఒకరు కంకులు కాల్చుతూ మరొకరు ప్రయాణికుల వద్ద అమ్మడానికి వెళ్తారు. ఇలా ప్రతి కుటుంబం నుంచి ఇద్దరు ముగ్గురు అర్ధరాత్రి వరకు రోడ్డుపైనే జీవనం గడుపుతున్నారు. కాగా, ఇప్పుడు వారి బతుకులు రోడ్డున పడ్డాయి. పాతూరు చౌరస్తా నుంచి రిమ్మనగూడ వరకు రింగ్ రోడ్డు ఫ్లైఓవర్ నిర్మించడంతో ప్రజ్ఞాపూర్ మీదికి వెళ్లే వేలాది వాహనాలు.. ఫ్లై ఓవర్ మీద నుంచి వెళ్లిపోతున్నాయి. దాంతో చిరు వ్యాపారులకు ఉపాధి అవకాశాలు తగ్గి నోటిలో మట్టి కొట్టినట్లయింది. రింగ్ రోడ్డు కాకముందు రోజుకు ఒక్కొక్క కుటుంబం 1000కి పైగా మక్క కంకులు, 3000 వరకు జామ కాయలు, వేలాది అరటి గెలలు, తినుబండారాలు అమ్ముకోవడంతో జీవనం మంచిగా సాగేదని చిరు వ్యాపారులు అంటున్నారు. ప్రస్తుతం రింగ్ రోడ్డు కావడంతో పూర్తి వాహనాలు దాని పైనుండే వెళ్లడం వల్ల ప్రస్తుతం ఒక్కొక్క కుటుంబం రెండు మూడు వందల కంకులు కూడా అమ్ముకోలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఒక మొక్క కంకిని రైతు నుంచి రూ.8 నుంచి పది రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని, ఇక్కడికి వచ్చేవరకు తాము 20 రూపాయలకు విక్రయించాలంటే ఎవరూ కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రయాణికుల రాకపోకలు తగ్గడంతో తెచ్చిన ధరకు ఒకటి రెండు రూపాయలు చూసుకుని అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందుతున్నారు. ఉరుకులు పరుగుల మధ్యన ఏ బస్సు ఎక్కడ నుంచి వస్తుందో తెలియని పరిస్థితుల్లో.. గతంలో అనేక మంది చనిపోయినట్టు స్థానికులు గుర్తుచేశారు. కాళ్లు, చేతులు కూడా ప్రమాదంలో కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని చెప్పారు. ప్రాణాలు పోయినా బతుకుదెరువు కోసం పరుగులు తప్పడం లేదన్నారు. గజ్వేల్, ప్రజ్ఞాపూర్ చుట్టూ రింగ్ రోడ్ కావడం వల్ల ప్రజ్ఞాపూర్ గ్రామంలో ఉన్న అన్ని వ్యాపారాలపై ప్రభావం పడింది. దాదాపు 25 భోజన శాలలు, మరో 25 వరకు టిఫిన్ సెంటర్లు, 30 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ప్రజ్ఞాపూర్ రోడ్డుపై ఉన్నాయి. ఇప్పుడు పూర్తిగా వాటి వ్యాపారం దెబ్బతిన్నాయని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు రూ.5000 నుంచి రూ.50 వేల వరకు బిజినెస్ నడిచేదని, ప్రస్తుతం మూడవ వంతు పడిపోయిందని తెలిపారు. అంతేకాకుండా రోజుకు రూ.లక్ష నడిచే మద్యం షాపులు రూ.50 వేల పడిపోయిందన్నారు. అయితే రింగ్ రోడ్డు నిర్మాణం ప్రజ్ఞాపూర్ పట్టణం ఉండే తీసుకుపోతామని ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు స్థానికులతో చర్చించినా వ్యాపారాలు పోతాయనే ఆవేదనతో వ్యతిరేకించారు. దాంతో ప్రజ్ఞాపూర్ బయటికి నుంచి రింగ్‌రోడ్ వెళ్లడంతో చిరువ్యాపారులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకుండా వారి బతుకులను రోడ్డుపాలు చేసింది. బడా వ్యాపారులు బతకగలిగినంతగా తాము బతకలేమని చిరు వ్యాపారులు కన్నీరు పెడుతున్నారు. ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మాణం పూర్తయిన తర్వాత అందులో తమకు ఒక పక్కకు ఉపాధి కోసం మక్క కంకులు, జామకాయలు, ఇతర తినుబండారులు అమ్ముకునేలా ఏర్పాటు చేయాలని చిరు వ్యాపారాలు విజ్ఞప్తి చేస్తున్నారు. బస్టాండులో ఉపాధి కల్పిస్తే కొంత ఊరట కలుగుతుందని కోరుతున్నారు.

పాతూరు మార్కెట్‌కు డిమాండ్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చుట్టూ రింగ్ రోడ్డు కాకముందు ప్రజ్ఞాపూర్‌లో వ్యాపారం జోరుగా జరిగేది. చిరు వ్యాపారాలు కూడా సంతోషంగా ఉండేవారు. ప్రస్తుతం రింగ్ రోడ్డు రావడం వల్ల ప్రజ్ఞాపూర్ దాటిన తర్వాత ఫ్లేవర్ బ్రిడ్జి దిగిన స్థలము లేని పాతూరు మార్కెట్ ఉండటం వల్ల ఆ మార్కెట్‌కు ప్రయాణికుల డిమాండ్ రోజురోజుకు పెరిగిపోతుంది. వ్యాపారాలు మూడు పూలు, ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. మర్కుక్ మండలం పాతూరు, ఇప్పలగూడెం, వర్గల్ మండలం సింగాయపల్లి తదితర గ్రామాల నుంచి పాతూరు మార్కెట్ కొచ్చి కూరగాయలు, పువ్వులు కాయలు పండ్లు, తినుబండారాలను విక్రయిస్తారు.

బస్టాండులో ఉపాధి కల్పించాలి



ప్రజ్ఞాపూర్‌లో బస్టాండ్ నిర్మిస్తున్నారు. అందులో ఒక పక్కకు మా అందరికీ కంకులు, పండ్లు, కాయలు ఇతర వస్తువులు విక్రయించే ఏర్పాటు చేయాలి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. సర్కారు అలా ఆలోచించాలి. లేకుంటే బతుకుదెరువు లేదు. కుటుంబంలో ఇద్దరు ఇక్కడే ఉంటే కనీసం కూలి పడటం లేదు. సర్కారు ఆలోచన చేయాలి. **- కలకుంట్ల సుగుణ**

రెక్కలాడుతున్న డొక్క నిండదు



రెక్కలు ఆడుతున్నాయి తప్ప డొక్క నిండటం లేదు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ఉంటే కూలి కూడా పడటం లేదు. రింగ్ రోడ్డు మీద బస్సులు, వాహనాలు వెళుతుండటంతో బతుకుతెరువు కష్టంగా మారింది. ప్రభుత్వం బస్టాండ్‌లో ఉపాధి కల్పించే విధంగా ఏర్పాటు చేయాలి.

- యాదగిరి

కొమ్మూరి గెలిస్తే ప్రజలు గెలిచినట్టే

- జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నవ తెలంగాణ కొమురవెల్లి

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలిస్తే జనగామ నియోజకవర్గ ప్రజలు గెలిచినట్టు అని జనగామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లెనిన్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన బిడ్డగా మీ ముందుకు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుతో వచ్చానని చెప్పారు. ఇక్కడి సమస్యల పట్ల పూర్తిగా అవగాహనతో ఉన్నానని గెలిచిన వెంటనే గ్రామాలలో నెలకొన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉంటూ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తెలంగాణ ఇచ్చిన ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.స్థానికేతరులు గెలిస్తే నియోజకవర్గాన్ని దోచుకుంటారని రెండుసార్లు గెలిచిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అదే పని చేశాడని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, జేఏసీ చైర్మన్ రామగళ్ళ పరమేశ్వర్ నాయకులు కొమ్ము నర్సింగరావు,పుర్మ ఆగంరెడ్డి, ఉడుముల భాస్కర్ రెడ్డి, కొమ్ము రవి, చెవిటి లింగం, మంజ మల్లేశం, జంగని రవి, సురేష్ కృష్ణ, లెనిన్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఆదరిస్తున్న ప్రజలు

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీకి ఆదరిస్తున్నారని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని వైష్ణవి గార్డెన్లో సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన చిరు వ్యాపారస్తులు అందరూ సీఎం కేసీఆర్ సంపూర్ణ మద్దతు తెలుపరన్నారు. మేమంతా కేసీఆర్ వెంటే అని నినాదాలు చేస్తూ మేమందరం కేసీఆర్ వెంబడి నడుస్తామంటూ ఉత్సహంగా మద్దతు తెలిపారన్నారు.అనంతరం వైష్ణవి గార్డెన్ లోని వైష్ణవి గార్డెన్ యూపీ రాష్ట్రానికి సంబంధించిన సెటిలర్స్ అందరూ సీఎం కేసీఆర్ కి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఓట్ బ్యాంకు ఉన్నవారు అందరూ తెలంగాణ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై ముందుకు వచ్చామన్నారు. యూపీ రాష్ట్రం సెటిలర్స్ ఓటర్స్ అందరు కలిసి తమ ఏకగ్రీవ కాపీని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి కి అందజేశారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసయిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మూడో వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్,యూపీ సంగం అధ్యక్షులు జితేందర్ శర్మ, ఉపాధ్యక్షులు నందు ప్రజాపతి, రాజు, సునీల్, లలన్, ధారాబాయి, ముసాయిద్, రాజు, రాజకుమార్, దీపక్, భరత్, జ్వాలా, రామ్ తిలక్, రామ్ నివాస్, రంజాన్, తదితరులు బిఆర్ఎస్ లో చేరారు.



అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ

నవ తెలంగాణ - సిద్దిపేట

ఒక అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములను నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందే విధంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూజల హరికృష్ణ ఓటర్లను కోరారు. ఆదివారం పట్టణంలో ఆయన గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని, తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న మోసాలకు బుద్ధి చెప్పి, మార్పు తెచ్చి చూపిస్తా అని అన్నారు. 30 సంవత్సరాలుగా ఒకే కుటుంబ పాలనను సిద్దిపేటలో చూస్తున్నామని, మార్పు అవసరమని, ఇతరులు కూడా ఈ విధంగా పరిపాలిస్తారో చూడాలని, తనకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒకటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి స్కీం కూడా వారి కార్యకర్తలకు అందించారే తప్ప, నిజమైన లబ్ధిదారులకు అందలేదన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వం యొక్క పథకాలు అందాయని, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందించే స్కీములు అందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి, తనను గెలిపించాలని కోరారు.



కర్ణాటక కష్టాలు మనకొద్దు

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవ తెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రజలు, గద్వేల్ నియోజకవర్గం ప్రజలు కర్ణాటక కష్టాలు మనం తెచ్చుకోవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్‌ను నమ్ముకొని ప్రజలు ఓట్లేస్తే కనీసం మూడు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. రైతులు రోడ్లపైకి వస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలబడ్డాయని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో ఒరిగేదేమీ లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డికి డిపాజిట్ కూడా రాదన్నారు. కాంగ్రెస్, బీజేపీ డిపాజిట్ల కోసం వెంపర్లాడుతున్నాయని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలు సీఎం కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రైతులకు 24 గంటలు ఇస్తున్న ప్రభుత్వం కావాలా.. మూడు గంటలు ఇస్తున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు.

60 ఏళ్లలో లేని అభివృద్ధి తొమ్మిదేళ్లలో చేసి చూపించాం




హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

గత ప్రభుత్వాలు 60 సంవత్సరాల కాలంలో చేయలేని అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేసి చూపించాడని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలోని శుభం గార్డెన్ లో బి ఆర్ టి యు అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ,బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి అవకాశం ఇస్తూ ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకుందామని మాజీ మంత్రి పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కార్మిక, కర్షకుల అభ్యున్నతికి కోసం కెసిఆర్ ఎంతో కృషి చేశాడన్నారు. దేశంలోనే అత్యున్నత విధానాలు పాటిస్తూ, పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు . తెలంగాణలో ఈ అభివృద్ధి నిరంతరం ఇలాగే కొనసాగించుకోవలంటే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, లేబర్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన ఐలేని అనిత, కొడముంజ రమేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక.. చైతన్యానికి అడ్డా



- దొమ్మాట నుంచి దుబ్బాకగా మార్పు
- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి

నవ తెలంగాణ- దుబ్బాక

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిలూదింది దుబ్బాక. ఈ ప్రాంతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఓటర్లు రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. పోరాటాలకు పురిటిగడ్డగా పేరొందిన ఈ ప్రాంతంలో విలక్షణమైన తీర్పు ఇస్తున్నారు. దొమ్మాట నుంచి దుబ్బాక నియోజకవర్గంగా మార్పు చెందింది. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మున్సిపాలిటీ, దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి, దౌల్తాబాద్, రాయపోలు, తొగుట, మెదక్ జిల్లాలోని చేగుంట, నార్సింగి మండలాలు ఈ నియోజకవర్గ పరిధిలో చేర్చారు. ఒక్క చేగుంట మండలం మినహా మిగతా 7 మండలాల్లో పరిశ్రమలు లేవు. వ్యవసాయ ఆధారిత, చేనేత, బీడీ కార్మికులే అధికంగా ఉన్న నియోజకవర్గమిది.

మూడుసార్లు మారిన దుబ్బాక

దుబ్బాక నియోజకవర్గ భౌగోళిక స్వరూపం 3 సార్లు మారింది. 1952లో మొదటిసారిగా నంగునూరు మండలం రాజగోపాల్‌పేట నియోజకవర్గ కేంద్రంగా ఉండేది. తర్వాత 1957లో దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాటను నియోజకవర్గ కేంద్రంగా మార్చారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో దుబ్బాక నియోజకవర్గం కేంద్రంగా చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1 లక్ష 94 వేల 664 మంది ఓటర్లు ఉన్నారు.

16 పర్యాయాలు ఎన్నికలు

దుబ్బాక నియోజకవర్గానికి ఇప్పటివరకు 16 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ 5, టిడిపి 4, టిఆర్ఎస్ 4, బిజెపి 1, పిడిఎఫ్ 1, స్వతంత్రులు 2 పర్యాయాలు గెలుపొందారు. ప్రధాన పార్టీలకు చెందిన వారే అధికంగా విజయం సాధించారు.

ఉన్నత పదవులు

1978 లో కాంగ్రెస్ నుండి గెలిచిన ఐరేని లింగయ్య అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. టిడిపి నుండి చెరుకు ముత్యంరెడ్డి మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించారు. 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో చెరుకు ముత్యంరెడ్డి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రిగా పని చేశారు. 2009లో కాంగ్రెస్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ ,రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా ముత్యంరెడ్డి పనిచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 2014లో ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్‌గా పని చేశారు.

సీఎం కేసీఆర్ తో అనుబంధం ఉన్న ప్రాంతం

నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాక పట్టణానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ప్రత్యేక అనుబంధం ఉంది. సీఎం కేసిఆర్ తన చిన్ననాటి చదువులు దుబ్బాకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గడిచాయి. పట్టణంలోని రామసముద్రం చెరువు కట్టపై కవిత్వాలు రాసేవారు. ఆ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ 2016 లో దుబ్బాకకు వచ్చిన సమయంలో సీఎం కేసీఆర్ తాను చదువుకున్న పాత స్కూల్‌ను పునర్నిర్మించాలని ఆదేశిస్తూ రూ.10 కోట్లు మంజూరు చేశారు. ఆయన పేరిటే అధునాతన సౌకర్యాలతో కెసిఆర్ స్కూల్ నిర్మించారు.

నేటి వరకు ఎన్నికైన శాసనసభ్యులు

కె.వి.నారాయణరెడ్డి	1952	స్వతంత్ర
అనంతరెడ్డి	1957	(పిడిఎఫ్)
ఖాజామోహినోద్దీన్	1962	కాంగ్రెస్
భీమ్‌రెడ్డి	1967,	స్వతంత్ర
రామ్‌చంద్రారెడ్డి	1972	కాంగ్రెస్
ఐరేని లింగయ్య	1978, 1983	కాంగ్రెస్
డి.రామ్ చంద్రారెడ్డి	1985	టిడిపి
చెరుకు ముత్యంరెడ్డి	1989,1994	
	1999 టిడిపి, 2009 కాంగ్రెస్	
సోలిపేట రామలింగారెడ్డి	2004 ,2008, 2014, 2018 బీఆర్ఎస్	
రఘునందన్ రావు	2020	బీజేపీ





కొత్త మలుపు

- అభివృద్ధి పథంలో కాసులాబాదు
- అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ తుమ్మల బాలరాజు

నవ తెలంగాణ మిరుదొడ్డి: ఆయనకు పేదలంటే ఆప్యాయత.. నమ్మకం. కష్టపడి చెమటోర్చి పని చేస్తూ ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు తుమ్మల బాలరాజు గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నారు. మిరుదొడ్డి మండలం కాసులాబాద్‌లో తుమ్మల బాలరాజు సామాన్య నాయకుడు. ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాసులాబాదుకు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. భూమిలేని దళితులకు భూ పంపిణీ చేయించారు. సీఎల్డీపీ ద్వారా బోరు మోటార్లు మంజూరు చేయించారు. పేదలకు, దళిత బహుజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేశారు. గ్రామంలో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఎన్నో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా కృషి చేశారు. గ్రామంలో మహిళా భవనం, స్మశాన వాటిక, సిసి రోడ్లు, ఎస్సీ, బీసీ కమిటీలను ఏర్పాటు చేశారు. వాడవాడలో మురికి కాలువలు నిర్మించారు. క్రీడా ప్రాంగణం, వన నర్సరీ ఏర్పాటు చేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.

పల్లా గెలవాలని లక్ష్మీనరసింహస్వామికి పూజలు



నవతెలంగాణ-మద్దూరు

బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యాదాద్రి లక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మద్దూరు, ధూల్మిట్ట మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు 100 మందితో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన చిలుకూరి రమాకాంత్ రెడ్డి, మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో 150 మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మగాని శివయ్య గౌడ్, మద్దూరు మండల నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, పుల్లూరి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల శ్రీనివాస్, వడ్డానం శ్రీకాంత్, నల్లసాని రాజిరెడ్డి, మాడిశెట్టి సతీష్, మారెళ్ళ బాలరాజురెడ్డి, బొమ్మగాని ప్రణయ్ గౌడ్, ఇర్రి రాజు, గుల్ల రాజు, బియ్య మహేష్, కరెడ్ల రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను గుర్తించని బీఆర్ఎస్



తెరాస అభ్యర్థి బీమా లక్ష్మణ్

నవతెలంగాణ-చేర్యాల

ముదిరాజ్‌లను బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గుర్తించడం లేదని తెలంగాణ రాజ్య సమితి (టీఆర్ఎస్) జనగామ అభ్యర్థి బీమా లక్ష్మణ్ అన్నారు. చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్ లో ఆదివారం భీమా లక్ష్మణ్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమ లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి కనీసం ఒక్క ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ ఎన్నికలలో టీఆర్ఎస్ తరపు బరిలో ఉన్న తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించాలని కోరారు. సోషల్ మీడియా వారియర్స్ సక్రమంగా పనిచేస్తే విజయం తమదేనన్నారు.

ఊహించని మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపిద్దాం



నవతెలంగాణ-జగదేవపూర్

గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఊహించని మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వమించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధినేత కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేరవేసి అత్యధిక మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సమన్వయంతో అందరం కలిసి పని చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ బాలేశం గౌడ్, జడ్పీటీసి సుధాకర్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ రంగారెడ్డి, రైతు బందు అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, కొండపోచమ్మ ఆలయ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నరేష్, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ తదితర ముఖ్యనాయకుల నిర్ణయం మేరకు 1వ తేదీన కొండపోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించుకుందామన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి



చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావడంతో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. అనుకున్న దాని కంటే ఎక్కువ కార్యకర్తలు రావడంతో చెరుకు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే ఉన్నాయని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. దొరల తెలంగాణకు, ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ప్రత్యేక తెలంగాణలో ప్రజల గొంతు వినిపించుకుందామన్నారు. సోనియమ్మ ఆకాంక్ష దొరల తెలంగాణ కాదు... ప్రజల తెలంగాణ అని తెలిపారు. తెలంగాణ ఒకే కుటుంబం చేతిలో బందీ అయిందని మండిపడ్డారు.

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు







నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికల విధులలో భాగంగా ఆదివారం పట్టణంలోని చుంచనకోట క్రాస్ రోడ్డు జాతీయ రహదారి 365 బి పై కేంద్ర భద్రత బలగాలు, స్థానిక పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం వాహనాలలో తరలించే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ పి. సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కేంద్ర భద్రత బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్‌లో పోలీసులు వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ కిరణ్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కేంద్ర బలగాలతో కలిసి ఆకస్మిక వాహనాలు తనిఖీ నిర్వహించామన్నారు. ఆధారాలు లేని నగదు కానీ, మద్యం, ఓటర్లను ప్రలోభాలకు కురిచేసే వస్తువులను, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు తోట మహేష్, తాండ్ర వివేక్, తిరుపతి, శ్రీనివాస్, కేంద్ర బలగాలు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఎన్నికల నిబంధనను ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై నరేష్ అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండలంలోని లింగుపల్లితో పాటు పలు గ్రామాల్లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

సీపీఐ (ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య

నవ తెలంగాణ-కొండపాక



మండలంలో అనేక గ్రామాలలో వరి కోతలు మొదలుపెట్టి ఇప్పటికి 15 రోజులు అవుతున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి అమ్ములు బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. రైతులు వరి కోతలు కోసి పదిహేను రోజులు అవుతుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులు వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

నవతెలంగాణ-నంగునూరు : మండలంలో వరి కోతలు ప్రారంభమై ఇరవై రోజుల కావొస్తున్నా నేటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదని రైతు సంఘం నాయకులు చింతల రాజు, చెలికాని యాదగిరి యాదవ్ ఆవేదన వ్యక్తనం చేశారు. కోసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల్లో పేరుకపోయిందన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో దళారులు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో రైతులకు పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు.రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులకు ఎన్నికలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పదించి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు.

ఆలయ ఉద్యోగికి మెమో

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఉద్యోగి సార్ల విజయ్ కుమార్‌కు ఆలయ ఈవో ఆలూరి బాలాజీ ఆదివారం మెమో ఇచ్చారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ విధుల పట్ల విజయ్ కుమార్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని, అందువల్లనే మెమో జారీ చేశామని చెప్పారు. విధినిర్వహణలో ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చేర్యాల : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు (సోమవారం) మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తారిఖ్ అన్వర్ తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

ముడుపు కట్టిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-గజ్వేల్

ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ సీఎం కావాలని కోరుగూ మహంకాళి అమ్మవారి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఆదివారం ముడుపులు కట్టారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డిలు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, వంటేరు గోపాల్ రెడ్డి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కలు భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పవర్ ప్లాంట్ నిర్మాణం అబద్ధ ప్రచారం



జూట పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దు

ఎంపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట

ఒక్క రైతు గుంట భూమి పోయినా తాను తన పదవికి రాజీనామా చేస్తానని ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జప్తి లింగారెడ్డి పల్లి పరిధిలోని సింగరాళ్ల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జప్తి లింగారెడ్డి పల్లి, ఎల్.బంజేరు పల్లి, లింగాపూర్, వెంకట్రావుపేట, చందాపూర్, రాంపూర్, లింగంపేట, తొగుట గ్రామలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వెంకట్రావు పేట, జప్తి లింగా రెడ్డి పల్లి, ఎల్.బంజేరు పల్లి, లింగాపూర్, చందాపూర్ గ్రామాలు పవర్ ప్లాంట్ నిర్మాణం చేస్తారని ప్రతి పక్ష పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో అలాంటిదేమి లేదని, మీ గ్రామాలకు నేను భరోసా ఇస్తున్నానన్నారు. ఏ రైతు గుంట భూమి కోల్పోయినా తాను తన పదవికి రాజీనామా చేస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ పాలిత గుజరాత్ రాష్ట్రంలో పాలన బాగుంటే వలస కూలీలు తెలంగాణకు ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. టీవీలలో మాట్లాడేవారు కాదు ప్రజలలో ఉండి పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,.కాన్గల్ సొసైటీ చైర్మన్ హరి కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమరయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి తరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు : ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ధీమా వ్యక్తంచేశారు. ఆదివారం మండలంలోని నర్మెట గ్రామానికి చెందిన 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలతో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతోందని స్పష్టం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఓటమి భయంతో కేటీఆర్, హరీష్ రావులు పిచ్చి కూతలు కూస్తున్నరని ఆరోపించారు. అధికారం ముసుగులో అవినీతి సొమ్ము తినడానికి అలవాటు పడ్డ కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలకు ప్రజలలో మంచి స్పందన రావడం మింగుడు పడటం లేదన్నారు. సర్వేల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉండడంతో పిచ్చి కూతలు కూస్తున్నారన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, రాజిరెడ్డి, అనరాజు నాగరాజు,ముస్త్యాల యాదగిరి, గంధమాల యాదగిరి, గోపాల్ రెడ్డి, గట్టు కిరణ్, రజినీకాంత్, గౌరబోయిన రాజు, మొతకాని కనకయ్య, కలకుంట్ల కనకయ్య, ముడికె మల్లేశం, గందమళ్ళ లింగం, దసవరం శ్రీనివాస్, దండ్ల పర్శరాములు, దండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫోటో ప్రింటింగ్ మిషన్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

నవతెలంగాణ -గజ్వేల్ : యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శ్రీసాయి డిజిటల్ ఫోటో స్టూడియో వారు అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కలర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, గజ్వెల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకియుద్దీన్, రాష్ట్ర రైతు బంధు కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, మెదక్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మర్కుక్ మండల ఎంపీపీ పాండు గౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, మర్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి భాగ్య లక్ష్మి దుర్గ ప్రసాద్ ప్రొపరేటర్ శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ల్యాబ్‌లో ప్రింటింగ్ రంగంలో అన్ని రకాల ప్రింట్లని అతి తక్కువ ధరలకే అందుబాటులో ఉండేలా ప్రయత్నం చేసి వినియోగ దారుల మన్నన పొందుతూ ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ ఆర్కే శ్రీనివాస్, నిమ్మ రమేష్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, బీఆర్ఎస్ నాయకులు, ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు
- నిరుపేదల పక్షపాతి ఎమ్మెల్యే జీఎంఆర్ : ఉత్తరప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ ఠాకూర్



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మైత్రి గ్రౌండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం మీదుగా జీఎంఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో.. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు పట్టణ నాయకుడు విజయభాస్కర్ రెడ్డి, కృష్ణ యాదవ్, సంతోష్ యాదవ్, మహేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, కాజిపల్లి, ముత్తంగి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల మూలంగా మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో 29 రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవనం సాగిస్తున్నారన్నారు. కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అన్ని వర్గాల పండుగలను సమాన స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ ఠాకూర్ మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం పటాన్‌చెరు నియోజకవర్గంలో జీవనం సాగిస్తున్నారని, వారందరినీ సొంత కుటుంబ సభ్యుల వలే చూసుకుంటూ వారి ఆర్థిక ప్రగతికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా నిలిపిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రసంగించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్పా నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, వరప్రసాద్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, శ్రీధర్ చారి, సందీప్ షా, పార్టీ పట్టణ అధ్యక్షులు అప్జల్, వివిధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఎంకపల్లి గ్రామంలోని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 70 మంది యువకులు సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి చింతా ప్రభాకర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అనిల్, అక్షయ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధితో పాటు మేనిఫెస్టోని చూసి బీఆర్ఎస్‌లో చేరామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే చింతా ప్రభాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు, ఎంపీటీసీ అహ్మద్, సర్పంచ్ సునంద గండయ్య, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నాయకులు శివ, శ్రవణ్, మహబూబ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బొల్లారంలో నివసిస్తున్న బీహార్, యూపీ, ఒరిస్సాతో పాటు రాష్ట్రాలతో తేడా లేకుండా మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డిపై అభిమానంతో భారీ సంఖ్యలో ఆ సమావేశానికి తరలి వెళ్లారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్యరావుకు మద్దతు తెలుపుతూ.. పార్టీలో చేరుతున్నారని టీఎస్ఐడీసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాల యంలో పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మున్సిపల్ మాజీ చైర్మెన్ మంకల్ సుభాష్, మాజీ కౌన్సిలర్లతో కలిసి తన్వీర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ.. వందేండ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిందన్నారు. అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఎదిగిందన్నారు. కాబట్టి మరోమారు కారు గుర్తుకు ఓటేసి స్థానికంగా మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, నామ రవి కిరణ్, యూనిస్, మోతీరామ్ తదితరులు పాల్గొన్నారు.



రేపటి దళిత సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాయికోడ్

పుల్కల్ మండల కేంద్రంలో రేపు(మంగళవారం) నిర్వహించే 'దళిత ఆశీర్వాద సభ'ను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మారుతి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఆదివారం దళితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత మండల కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులుగా జి రవీందర్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆందోల్ నియోజకవర్గంలో స్థానికేతరుల పాలనలో దళితులు అభివృద్ధికి నోచుకోలేకుండా పోయారన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గెలిచిన తర్వాత దళితుల జీవితాల్లో అభివృద్ధి చోటుచేసుకుందన్నారు. క్రాంతి కిరణ్ స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలను తీరుస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఆయనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ మారుతి, సర్పంచులు శంకర్, ప్రవీణ్, కృష్ణ, ప్రవీణ్, ఎంపీటీసీ నిరంజన్, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి భారీ మెజార్టీతో ఆశీర్వదించండి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్ మండలం లోని లింగాపూర్, మాద్వార్, హనుమంతరావుపేట్ గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణఖేడ్ నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నదని.. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ప్రతీగ్రామంలో సీసీరోడ్లు, డ్రయినేజీలతో పాటు ప్రజల కో సం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ సహకారంతో చేపట్టినట్టు తెలిపారు. ఈ అభివృద్ధి ఇలాగే ముందుకు సాగాలన్నా.. మరిన్ని సంక్షేమ పథకాలు రావాలన్నా.. బీఆర్ఎస్‌కే ఓటు ఓసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షులు పరమేష్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, ఎంపీటీసీ కృష్ణ, పార్టీ మండల ఉపాధ్యక్షులు జుర్రు నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి చూసి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయాలని చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చిలో ఆదివారం ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. చింతా ప్రభాకర్ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని.. కాబట్టి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ప్రభుదాస్, మోహన్, ప్రవీణ్, పాస్టర్ అమృత రాజ్, రవి చర్చి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు సంక్షేమం సాధ్యం



నవతెలంగాణ-కోహిర్

సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్నా... మీ కోసం' కార్యక్రమంలో భాగంగా కోహిర్ మండల పరిధిలోని దిగ్వాల్, కవేల్లి, కొత్తూర్(డి), వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో నాయకులతో కలిసి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పాల్గొని.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో సూపర్ స్పెషలిటీ వైద్యశాలలు అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం ఇస్తామన్నారు. కేసీఆర్ మాటలు నమ్మి మరో సారి తెలంగాణ ప్రజలు మోసపోకుండా చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆయా పార్టీలు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంలింగా రెడ్డి, ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ రాందాస్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో నరసింహులు, సలావుద్దీన్, యాదుల్, సతీష్, రవి, గొల్ల కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ బారాస నాయకులు మాత్రం శెట్టి ప్రవీణ్, ఉపసర్పంచ్ షబ్బీర్ ఖాన్, ఆశప్ప, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



శివాలయ నిర్మాణానికి వర్తక సంఘం సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగం శివాలయానికి స్థానిక వర్తక సంఘం రూ.20,000 సాయాన్ని ఆదివారం అందించింది. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ గౌడ్, టెంట్ శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల లింగం, మంద రమేష్, బ్రహ్మేంద్ర గౌడ్, దుబ్బాక మహేష్ యాదవ్, తోట నర్సింగ్ రావు వెంకటేష్, మున్ని నర్సింలు, యాదం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని విమర్శించే స్థాయి జగ్గారెడ్డికి లేదు



నవతెలంగాణ-సంగారెడ్డి

మంత్రి హరీశ్‌రావును విమర్శించే స్థాయి జగ్గారెడ్డికి లేదు అని టీఎస్ ఎంఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంత్రిపై జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగ్గారెడ్డి ఎమ్మెల్యే అయిన తరువాత సంగారెడ్డికి ఎన్ని సార్లు వచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. సంగారెడ్డి ప్రజలకు జగ్గారెడ్డి చేసింది ఏముందో చెప్పాలన్నారు. జిల్లా మంత్రిగా ఉన్న హరీశ్‌రావు సంగారెడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఐదేండ్లలో సంగారెడ్డికి జగ్గారెడ్డి ఒక్క రూపాయి అయినా తీసుకొచ్చిండా అని ప్రశ్నించారు. సంగారెడ్డిలోని రామ్ మందిర్ వద్ద చర్చకు రావాలని సవాల్ విసిరారు.



పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో గల స్థానిక శ్రీ దుర్గా గార్డెన్‌లో పద్మశాలీలు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సంగారెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలీలు మాట్లాడుతూ.. చింతా ప్రభాకర్‌ను బీఆర్ఎస్ మాడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. పద్మశాలి కుల బంధువులందరూ ఒక్క మాటపై నిలబడి.. పద్మశాలి ముద్దుబిడ్డ చింతా ప్రభాకర్‌ను గెలిపించుకుంటామని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి శ్రీరామ్ శ్రీనివాస్, మచ్చ ప్రభాకర్, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ,మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవి, సదాశివపేట నాలుగు వార్డుల పద్మశాలి అధ్యక్షులు, కార్యదర్శులు,మరియు పట్టణ పద్మశాలీలు పాల్గొన్నారు.



కొనసాగుతున్న ఎంఆర్ఎఫ్ కార్మికుల నిరసన

నవతెలంగాణ-సదాశివపేట

వేతన ఒప్పందం కోసం గత కొన్ని రోజులుగా 1800 మంది ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికులు భోజనం చేయకుండా నిరసన చేపడుతున్నా.. యాజమాన్యం పట్టించుకోకపోవడం సరికాదని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్డ వెంకట్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేతనం ఒప్పందం అమలు చేయకుండా ఎంఆర్ఎఫ్ యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నదన్నారు.కార్మికులు పడే బాధలు బయటకు పొక్కకుండా అణిచివేస్తున్నదని ఆరోపించారు. కొంతమంది పెద్దమనుషులుగా చెలామణి అవుతూ.. దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారన్నారు. యాజమాన్యానికి తొత్తులుగా వ్యవహరిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నార న్నారు. అతి త్వరలో ఎంఆర్ఎఫ్ కార్మికుల పక్షాన స్టేట్ లేబర్ కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కలిసి కార్మికుల బాధలను వివరిస్తామన్నారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు సమన్యాయం



నవతెలంగాణ-న్యాల్‌కల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే.. సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగు తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మెటల్‌కుంట తిరుపతిరెడ్డి అన్నారు. మెటల్‌కుంట గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సంక్షేమం అందుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మెటల్‌కుంట వార్డ్ మెంబర్ చాకలి బాబు, ప్రశాంత్, శ్రీనివాస్, అశోక్, నర్సిలు, సునీల్, రాజు, శివ తదితరులు ఉన్నారు.

బ్లాస్టింగులతో బెంబేలు..
క్రషర్లతో బేజారు



- పర్యావరణానికి విఘాతం కలుగుతుందంటూ గ్రామస్తులు ఆవేదన
- క్రషర్లు, క్వారీల తీరుపై మాదారం వాసుల మండిపాటు

నవతెలంగాణ-జిన్నారం

విచ్చలవిడి బ్లాస్టింగులు, భయంకరమైన శబ్దాలు, శ్వాస పీల్చుకోలేని విధంగా దుమ్ము ధూళి లాంటి పరిస్థితుల్లో మాదారం గ్రామస్తులు నరకయాతన అను భవిస్తున్నారు. కంకర క్రషర్లు, క్వారీలతో నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. అయినప్పటికీ తమను పట్టించుకునే నాథుడే లేడని సదరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్లు, కంకర క్వారీలు ఏర్పాటైతే ప్రజలకు జనావాసాలకు ఇబ్బందులు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఎలాంటి పరిమితులను పాటించ చాలి? ఒకవేళ నిబంధనలు పాటించకపోతే సదరు క్రషర్లు క్వారీలపై ఏమే రకు చర్యలు తీసుకోవాలి? క్రషర్లు క్వారీలపై పర్యవేక్షణ నిఘా చర్యలు తీసుకోవాల్సిన విభాగాలు ఏం చేస్తున్నాయి? అనే తమ సందేహాలకు జవాబులు ప్రశ్నార్థకంగా మిగిలిపోయాయంటూ వాపోతున్నారు.

జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల కంకర క్రషర్లు, క్వారీలతో స్థానికులు ఏండ్ల తరబడిగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఇటీవలే నూతన క్వారీలను సైతం ఏర్పాటు చేశారు. అయితే ఈ విషయంలో స్థాని కంగా నూతన కంకర క్రషర్లు, క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దంటూ గ్రామస్తులందరూ మూకుమ్మడిగా ప్రజాభిప్రాయ సేకరణలో తెగేసి చెప్పారు. అయినప్పటికీ వాటికి అనుమతి లభించడంతో సమస్య మరింత ఎక్కువైంది.

ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం



గ్రామస్తులు వ్యతిరేకించినా.. నూతన క్వారీలకు, క్రషర్లకు అనుమతులు ఇవ్వడం గురించి రాష్ట్ర మైన్స్ విభాగం, జియాలజీ విభాగం, గనుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి విభాగం, జిల్లా యంత్రాంగానికి, స్థానిక మండల యంత్రాంగానికి, పలుమార్లు విన్నవించాం. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలి.

-విజయ్ గౌడ్, టీఎస్ జేఏసీ అధ్యక్షులు

భయంతో వణికి పోతున్న జనాలు...

క్రషర్ల విచ్చలవిడి పేలుళ్లతో భయంకరమైన శబ్దాల నేపథ్యంలో జనాలు భయంతో వణికి పోతున్నారు. ప్రధానంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహి ళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లాస్టింగ్‌తో దట్ట మైన ధూళి కమ్ముకుని.. గుక్క తిప్పుకొని దుస్థితి ఏర్పడు తున్నది. విపరీతమైన ధూళితో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నా యంటూ స్థానికులు వాపోయారు. విచ్చలవిడి క్లస్టర్ బ్లాస్టింగ్‌తో ఇండ్లు కూడా బీటలు వారుతున్నాయి. ఈ దుమ్ము ధూళితో వృద్ధు లు, గర్భిణీలు, చిన్నపిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నామని పలువురు వాపోతున్నారు.

అధికారులు సమస్య పట్టదా?

కంకర క్రషర్లు క్వారీల కారణంగా అనేక ఇబ్బందులకు తాము గురవుతున్న తమ బాధను పట్టించుకునే నాథుడే కరువయ్యారంటూ మాదారం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్, జియాలజీ, ఇతర సంబంధిత రంగాలకు సంబంధించిన అధికారులు మా గోడును ఆలకించండి కంకర క్రషర్లు క్వారీల వల్ల తావు పడుతున్న ఇబ్బందులను దూరం చేయడంతో పాటు సహజమైన స్వచ్ఛమైన వాతావరణంలో తాము బతుకు బండిని లాగేలా చూడండి అంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి

- ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-ఝరాసంగం

తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించి తనను గెలిపించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక రావు అన్నారు. మండల పరిధిలోని కొల్లూర్, తుమ్మన్పల్లి, సంగం - కే, కప్పాడ్, నర్సాపూర్, కంబాలపల్లి, గుంతమర్పల్లి, జునేగావ్, ఇస్లాంపూర్, ప్యారవరం, బొప్పన్పల్లి, గ్రామా ల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కంబాలపల్లిలో బీఆర్ఎస్ యువ నాయకులు విజయ్ కుమార్ పాటిల్ ఆధ్వర్యంలో దాదాపు 30 మంది యువకులు, మహిళలు పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు





చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ.. 2014వ నుంచి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్టు తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అన్నారు. అబద్ధాల కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దని ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ వై నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకటేశం, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు విజేందర్ రెడ్డి, బస్వరాజ్ పాటిల్, నరేష్, పరమేశ్వర్ పాటిల్, ఏజాస్ బాబా, రాజు, మాణిక్యం, క్రిష్ణ, నర్సింహ గౌడ్, ఫరూక్ పటేల్, నర్సింలు, ప్రవీణ్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-కంది

మండలంలోని చిమ్నాపూర్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది.. కంది మండల ఆత్మ కమిటీ చైర్మెన్ క్రిష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరహరి రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని శంశోద్దీన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తనయుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు పాల రాములు, వార్డు మెంబర్ రాజుతో పాటు 50 మందితో కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి నాయకులు, కార్యక ర్తలు బీఆర్ఎ స్ వైపు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయే ది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు బసవరాజ్ పటేల్, డీసీఎంఎస్ మాజీ చైర్మె న్ సిద్దన్న పటేల్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు నారాయణ, నాయకులు రాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు న్యాల్‌కల్‌కు మంత్రి హరీశ్‌రావు

- పర్యటనా ఏర్పాట్లను పరిశీలించిన డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నేడు(సోమవారం) మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు పర్యటనా ఏర్పా ట్లను ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్ ఆదివారం మండల బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. నేటి సాయంత్రం 5 గంటలకు న్యాలకల్‌లో బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నా రని.. అనంతరం రోడ్ షోలో పాల్గొంటారని వారు తెలిపారు. మండలంలోని ఎంపీపీ, జెడ్పీ టీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయ



వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, నాయకులు నరసింహారెడ్డి, భాస్కర్, బసవరాజ్ పాటిల్, గౌస్, షబ్బీర్ ఖాన్, ప్రవీణ్, వెంకట్ తదితరులు ఉన్నారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ విజయం తథ్యం

నవతెలంగాణ-మర్కుక్



అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి తూంకుంట నర్సారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు చేబర్తి ర్యాకం యాదగిరి అన్నారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని 9 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరగలేదన్నారు.నేడు ఏ ఒక్క సంక్షేమ పథకం అందుతలేదని గొర్రెల పంపిణీ బిసి బంధు దళిత బంధు అర్హులైన పేదలకు అందడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నరన్నారు.ధనదాహంతో బిజెపి,బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతున్నాయని ఎద్దేవా చేశారు.



బీసీ ముఖ్యమంత్రి నినాదంతో ముందుకు

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం కొస్తే బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించిందని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిని ఇక్కడ సమస్యలపై అవగాహన ఉందన్నారు. రాజేందర్ ను ప్రజలు దీవిస్తారని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు లడ్డా, తెలంగాణ స్టేట్ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ లో బిజెపి పార్టీ బలోపేతం చేస్తున్న మన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ పార్టీ నుండి భారీ సంఖ్యలో చేరుతున్నారని ఆయన చెప్పారు.




మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్కుక్

ఆపదలో ఉన్న వారి ఆదుకోవాల్సిన మనందరిపై ఉందని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన దేగల మల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది.ఆదివారం ఆయన మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గత నెల క్రితం మృతిచెందిన సద్దుల పరుశురాం కుటుంబానికి పరావర్చించి 25 కిలోల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఆయన తో పాటు పాములపర్తి ఉప సర్పంచ్ పద్మ నర్సింలు, బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు కరుణాకర్, చెక్కల నర్సింలు, స్వామి, కనకయ్య, మహేష్, స్వామి, తదితరులున్నారు.

నేడు జిన్నారంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం



సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ల బృందంతో కలిసి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేడు(సోమ వారం) మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించ నున్నట్లు జిన్నా రం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి రాజేష్ తెలిపారు. ముందుగా జంగంపేట ఎల్లమ్మ దేవాలయంలో పూజ నిర్వహించి ప్రచారం ప్రారంభిస్తారన్నారు. వావిలాల, గడ్డపోతారం, కాజిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఉంటుందన్నారు. పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాజేష్ కోరారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి యోగా పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

నేటి నుండి 3 రోజుల పాటు రాష్ట్రస్థాయి యోగా పోటీలు సిద్దిపేటలో టిటిసి భవన్, విపంచిలో నిర్వహం చనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ లోని అన్ని జిల్లాల నుంచి యోగ విద్యార్థి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలు అండర్ 14 , 17 సంవత్సరాల బాల బాలికలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి నవంబర్ ఒకటి వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి పది జిల్లాలు నుండి సుమారు 300 మంది క్రీడాకారులు, క్రీడా కారుణులు పాల్గొంటారని తెలిపారు. పోటీల్లో 40 మంది శిక్షకులు, మేనేజర్లు, న్యాయ నిర్ణేతలు, వ్యాయామ ఉపాధ్యాయులు, వాలంటీర్స్ పాల్గొంటారని తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డిలు పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని యోగ క్రీడాకారులు, సాధకులు, అభిమానులు అధిక సంఖ్యలో ఈ పోటీలకు హాజరై విద్యార్థుల అద్భుత యోగ విన్యాసాలను చూడాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1న జరిగే ముగింపు ఉత్సవంలో విజేతలకు మెడల్స్ ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ పోటీలో విజేతలను త్రిపురలో జరిగే జాతీయస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు, జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అస లక్ష్మణ్, వ్యాయామ ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాసులు, ఉప్పలయ్య, వెంకట స్వామి హరికిషన్, రాజమౌళి, శుభాకర్ రెడ్డి, లక్ష్మణ్ రావు ,నవీన్, సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో హరీశ్‌రావుకు పోటీనే లేదు

- 1.50 లక్షల మెజారిటీ ఖాయం
- బీఆర్ఎస్వీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్, పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీశ్‌రావుకు పోటీయే లేదని, ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు కేవలం డిపాజిట కోసం మాత్రమే ప్రాకులాడే పరిస్థితి ఉందని సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు నాగుల ప్రశాంత్, పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజకవర్గంలో మంత్రి హరీష్ రావుకు ఇతర పార్టీల నాయకులు ఏమాత్రం పోటీ కారని, కేవలం డిపాజిట్ల కోసం మాత్రమే వారు పోటీపడే పరిస్థితి ఉందన్నారు. కేవలం ఎలక్షన్ల సమయంలో మాత్రమే కనబడే కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని వారు ప్రశ్నించారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకుడు హరీష్ రావుకే ప్రజల మద్దతు ఉంటుందన్నారు. సిద్దిపేట నియోజక వర్గంలో మరోసారి రాష్ట్రంలోనే రికార్డు మెజారిటీ హరీష్ రావుకు వస్తుందన్నారు. ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో హరీష్ రావుకు లక్ష యాభై వేల మెజారిటీ వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేపీ యాదవ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- ఏడో వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడవసారి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఏడో వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కావడం వల్లే ఈ స్థాయిలో అభివృద్ధి జరిగిందన్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రి ఎమ్మెల్యేగా గెలిచి గజ్వేల్ అభివృద్ధిని దేశంలోనే ఒక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20వేల మెజార్టీ ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ను మూడోసారి గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ లోని ఏడవ వార్డులో ముఖ్యమంత్రి కేసీఆర్ కు వెయ్యి ఓట్ల మెజార్టీ తీసుకొస్తానని ఆయన చెప్పారు. తొమ్మిది సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిని, అలాగే సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, మహాలక్ష్మి పథకం, కెసిఆర్ బీమా, కెసిఆర్ కిట్టు తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు అందినట్లు చెప్పారు.

ఎమ్మెల్యే సతీష్ అన్ననే గెలిపించాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మచ్చలేని నాయకుడు పార్టీలకతీతంగా అందరిని ఆదరించి సాయం చేసే మనసున్న వ్యక్తి హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మనమందరం మన అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 8వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి ,కౌన్సిలర్లు వాల సుప్రజ నవీన్ రావు, గూళ్ళ రాజు, మిరియాల రమేష్,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు యండి అన్వర్, శంకర్ రెడ్డి ,యండి అయాబ్, కాశబోయిన లలిత, చిన్నబోయిన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





అవకాశం ఇస్తే ప్రజల పక్షాన నిలబడతా

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇస్తే ప్రజల పక్షాన నిలబడి అభివృద్ధి చేస్తానని కరీంనగర్ మాజీ ఎంపీ, కాంగ్రెస్ హుస్నాబాద్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ పట్టణంలోని కస్తూర్బా కాలనీలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో మీ ఇంటికి వస్తుందని, ప్రజలు ఆదరించి ఓటు వేస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. సాధించుకున్న తెలంగాణ లో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి చేయలేక పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బంక చందు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ అన్యాయం

నవతెలంగాణ-తొగుట

ఎంపీటీసీ, తొగుట మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు ముదిరాజ్ బీజేపీలోకి చేరారు. శనివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ లోకి చేరారు. తనతోపాటు 6 వ వార్డు సభ్యులు బీమరి కవిత స్వామి,4 వ వార్డు సభ్యులు బెజ్జనబోయిన శోభ స్వామి సుమారు 100 మంది బీఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరారు. బీఆర్ఎస్‌లో ముదిరాజులకు, బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీలకు స్థానం లేదని వెంకట్రావుపేట ఎంపీటీసీ నర్సింలు అన్నారు. బీజేపీలో చేరిన వారిలో బొగ్గుల స్వామి,పంది నర్సింలు, బెజ్జనమయిన సత్తయ్య,బొగ్గుల కనక య్య, నాగులపల్లి యాదగిరి,భీమరి నర్సింలు, పంది కనకయ్య బెజ్జనమైన స్వామి,బ్రమాండ్ల నర్సింలు, లింగంపేట చిన్నలింగం,తాడేపు నర్సింలు, పిట్ల పెద్ద స్వామి,బిక్షపతి,వలపు రమేష్, బెజ్జనమైన గణేష్, కంకణాల చిన్న కనక య్య, ఇప్ప స్వామి,కేసు నాగ రాజు,బొగ్గుల చిన్న బాలయ్య, బొగ్గుల నాగరాజు, రుద్రారం నరేష్, ఓబుల భాస్కర్, వల్లపు రాజు,బెజ నమైన అశోక్, నాగులపల్లి రాకేష్,నాగులపల్లి గణే ష్, కత్తుల ప్రశాంత్, పంది నవీన్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి నాగు ముదిరాజ్ రాజీనామా

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీలో 20 సంవత్స రాలుగా పనిచేస్తున్న సరైన గుర్తింపు లేదని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిండ్ల నాగు ముదిరాజ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీలో కొత్త వారికే అవకాశాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. పార్టీ అధిష్టానం కార్యకర్తలను పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. పార్టీలో అవమానాలు భరించలేకపోతున్నారని ఇంకా చాలామంది బయటకు వస్తారని ఆయన చెప్పారు. దీంతో భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.